# ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ వేగవంతం చేయాలి

: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

గురువారం 2, జులై 2026 www.prajajyothinews.com పేజీలు :10

# 'ప్రైవేటు' పుస్తకాల దందా!




- తల్లిదండ్రులపై కొనుగోలు ఒత్తిడి
- నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లోనే విక్రయాలు
- పట్టించుకోని విద్యాశాఖ
- రామడుగు మండలంలో వెలుగుచూస్తున్న పుస్తకాల వ్యాపారం...
- బయట కొనుగోలు చేసిన పుస్తకాలను నిరాకరిస్తున్న పాఠశాలలు..
- వేల రూపాయల అదనపు భారం మోస్తున్న తల్లిదండ్రులు...
- తనిఖీల్లో అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారులు..
- కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

రామడుగు, జూలై 1 (ప్రజా జ్యోతి):కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో రామడుగు మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల విక్రయం జోరుగా సాగుతోంది. విద్యాశాఖ నిబంధనలను పక్కనబెట్టి పాఠశాలల ప్రాంగణంలోనే పుస్తకాలు, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్ విక్రయిస్తూ, వాటిని తప్పనిసరిగా అక్కడే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.తల్లిదండ్రులకు బయట మార్కెట్‌లో తక్కువ ధరకు పుస్తకాలు లభించే అవకాశం ఉన్నప్పటికీ, "పాఠశాల ద్వారా ఇచ్చే పుస్తకాలే తీసుకోవాలి", "బయట కొనుగోలు చేసినవి అనుమతించం" అంటూ కొన్ని పాఠశాలలు పరోక్షంగా ఆంక్షలు విధిస్తున్నాయని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో ఒక్కో విద్యార్థిపై రూ.8 వేల నుంచి రూ.20 వేల వరకు అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదనపు పుస్తకాలతో విద్యార్థులపై ఒత్తిడి పడే అవకాశం ఉన్నదని వైద్య నిపుణులు చెబుతున్నారు.

వివరాలు 7లో..

# వామ్మో కుక్కలు..!

- కోరుట్లలో వీధికుక్కల బీభత్సం
- పెద్ద మస్జీద్ వెనుక ప్రాంతంలో తీవ్ర భయాందోళన
- బాయ్స్ హైస్కూల్, బ్రిలియంట్ స్కూల్, మస్జీద్‌కు వెళ్లే దారుల్లో కుక్కల సంచారం
- ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- గంగాధర మండలం మధురానగర్ లో రూ.30 లక్షల రూపాయలతో -
- ఆధునికరించిన బస్టాండ్ ను



# విధుల పట్ల క్రమశిక్షణ పాటించాలి

**– మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య**



**పెద్దపల్లి ప్రతినిధి జూలై 1 ప్రజా జ్యోతి:** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ శానిటేషన్ కార్మికులు విధుల పట్ల క్రమశిక్షణతో వ్యవహరించాలని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య సూచించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పట్టణ పరిశుభ్రతకు శానిటేషన్ కార్మికుల సేవలు ఎంతో కీలకమని పేర్కొన్న ఆయన, కొంతమంది కార్మికులు మూడు నుంచి నాలుగు నెలల పాటు విధులకు హాజరుకాకపోవడం వల్ల వార్డుల్లో పారిశుధ్య పనులు దెబ్బతింటున్నాయని అన్నారు. దీంతో మిగిలిన సిబ్బందిపై అదనపు భారం పడటంతో పాటు వార్డు కౌన్సిలర్లకు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. కార్మికులు అనారోగ్యం లేదా ఇతర కారణాల వల్ల విధులకు హాజరు కాలేని పరిస్థితుల్లో కమిషనర్ లేదా సంబంధిత అధికారులకు ముందస్తుగా సమాచారం అందించి అనుమతి తీసుకోవాలని సూచించారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరైతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో శానిటేషన్ కార్మికులకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, శానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు, జవాన్లు జయరాజ్, మోహన్, కరుణాకర్, అనిల్, చిన్న, వేణులాల్, మున్సిపల్ శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.



# తెలంగాణ మోడల్ స్కూల్‌లో జూలై 3న స్పాట్ అడ్మిషన్లు



**ధర్మారం,జూలై 1(ప్రజా జ్యోతి):** తెలంగాణ మోడల్ స్కూల్,ధర్మారం (టీజీఎంఎస్)లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాల విభాగం మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం జూలై 3న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం (జూలై 3) ఉదయం 10 గంటల నుంచి పాఠశాల ప్రాంగణంలో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు తమ టీసీ,మార్కుల మెమోలు, ఆధార్ కార్డు,పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు,ఇతర సంబంధిత ధృవపత్రాలతో హాజరుకావాలని సూచించారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్‌కుమార్ కోరారు.

# కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తెమట్టెల బహుకరణ



**ఇల్లంతకుంట జూలై 1(ప్రజజ్యోతి)** రాజన్నసిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం తాళ్ళ పెల్లి గ్రామంలో పాడిరైతు బొల్లవేని నర్సయ్య మీనవ్వ కూతురు హాన్విక వెంకటేష్ వివాహానికి కరీంనగర్ డెయిరీఆ ధ్వర్యంలో బుధవారం రోజు పుస్తేమట్టెలు అందజేసిన ఇల్లంతకుంట రూట్ సూపర్వైజర్ వెంకట్ రాంరెడ్డి ఈ ఈసందర్భంగా వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చెపట్టిందని అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తేమట్టెలు అందజేశామని తెలిపారు ఈకార్యక్రమంలో సూపర్వైజర్ వెంకట్ రాంరెడ్డి పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షు రాలు ఆబ్బు పద్మ నర్సింహా రెడ్డి సెక్రటరీ రాజి రెడ్డి .డైరెక్టర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**– ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**– గంగాధర మండలం మధురానగర్ లో రూ.30 లక్షల రూపాయలతో –**

**–ఆధునికరించిన బస్టాండ్ ను ప్రారంబించిన ఎమ్మెల్యే సత్యం.**



**గంగాధర జూలై 01: (ప్రజా జ్యోతి):** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం మధురానగర్ లో రూ. 30 లక్షలతో ఆధునీకరించిన ఆర్టీసీ బస్టాండ్ ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో ఆర్టీసీని పట్టించుకున్న వారు లేరని గుర్తు చేశారు. గంగాధర బస్టాండ్ అధ్వానంగా ఉండేదని, కనీసం బస్సులు కూడా బస్టాండులోకి వెళ్లలేదని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బస్టాండ్ ఆధునికరణ కోసం కృషి చేసినట్లు పేర్కొన్నారు. బస్టాండ్ చుట్టూ సీసీ రోడ్డు, ఆధునిక మరుగుదొడ్లు, ప్రయాణికులు కూర్చోవడానికి అనవుగా కుర్చీలు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఆర్టీసీ బస్సులు బస్టాండులోకి వచ్చేలా చర్యలు చేపట్టారు మరియు ఈ విద్యాసంవత్సరం నుండి గంగాధర మండల పరిధిలో చదువుతున్న అనేక మంది విద్యార్థుల సౌకర్యార్థం బస్ పాస్ కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో బస్టాండు అభివృద్ధి కి మరింత కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్.ఎం భూపతిరెడ్డి,డిపో మేనేజర్ విజయ మాధురి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు ముద్దం నగేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,సర్పంచ్లు వేముల భాస్కర్, రాచమల్ల రవి,లింగాల లింగయ్య,రేండ్ల శ్రీనివాస్ ,బీర్ల ఆనందం, చింతం ఆంజనేయులు, బారాజు ప్రభాకర్ రెడ్డి, పురమల్ల మనోహర్ ,మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, పడాల రాజన్న,కంకణాల రాజగోపాల్ రెడ్డి, గునుకొండ బాబు, వేముల అంజి, సాగి అజయ్ రావు, మేర్గ కొండయ్య, కర్ర బాపురెడ్డి, బైరిశెట్టి సంపత్,అట్ల శేఖర్ రెడ్డి, ఆరె రాజశేఖర్, గుడి ప్రవీణ్ రెడ్డి, కడారి కనకయ్య, గుండావేణి తిరుపతి, కొలిపాక మల్లేశం, పెంచాల చందు,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13వ వార్డ్ కోనాయిపల్లిలో ఘనంగా పోచమ్మ--ఎల్లమ్మ బోనాల మహోత్సవం



**వేములవాడ,జులై.01:ప్రజాజ్యోతి.** వేములవాడ మున్సిపల్ లో విలీన గ్రామమైన కోనాయిప ల్లిలో పోచమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజ లు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ మహోత్సవంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్థానిక కౌన్సిలర్ మూడపెల్లి నీలమ్మతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వార్డ్ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన వారు, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పశుసంపద చల్లగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డ్ ప్రజలు, మహిళలు, యువకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వసంత్ వ్యాలీలో ఘనంగా డాక్టర్స్ డే

### ఆదర్శ హాస్పిటల్ డాక్టర్స్ కు ఘన సన్మానం



**కరీంనగర్ టౌన్, జులై 1 (ప్రజాజ్యోతి )** నగరంలోని హనుమాన్ నగర్ లో గల వసంత్ వ్యాలీ పాఠశాలలో బుధవారం ఘనంగా జాతీయ డాక్టర్స్ డే ను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ ఆదర్శ హాస్పిటల్ సీఈఓ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కరివేద సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆదర్శ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆడెపు మానస, జనరల్ సర్జన్ మెతుకు మానస తేజస్విని, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ పెద్ది సందీప్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ పాటిస్తూ చదువుపై శ్రద్ధ పెట్టాలని తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని అప్పుడే ఉన్నత స్థాయి లక్ష్యాలను సాధిస్తారని విద్యార్థి దశలోనే తమ ఉన్నత లక్షల కొరకు చదివి తాము అనుకున్న వృత్తిలో రాణిస్తారని తెలిపారు, విద్యార్థి దశ అనేది ఒక గొప్ప వరమని ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో పాల్గొన్నప్పుడు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఏ ,బుచ్చిరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లోకెల్లా డాక్టర్ వృత్తి గొప్పదని కొనియాడారు ఈ సందర్భంగా ఆదర్శ హాస్పిటల్ డాక్టర్స్ ను ఘనంగా సన్మానించారు.

# పారమిత లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు




**కరీంనగర్ టౌన్, జులై 1( ప్రజాజ్యోతి )** స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ మరియు మంకమ్మతోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలల్లో ఘనంగా వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కరీంనగర్ కి చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొని వారి అమూల్యమైన సలహాలను అందించారు. ప్రాణాపాయ స్థితిలోనున్న వారిని కాపాడడమే వారి ప్రధాన కర్తవ్యమని తెలిపారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా॥ ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ వైద్యుల సేవలను గుర్తెరిగిన పూర్వీకులు "వైద్యో నారాయణో హరి:" అన్నారని అనగా వైద్యులు దేవునితో సమానమని , వారి సేవలు అనన్యమైనవని,రోగి లో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారి బాగు కొరకు నిరంతరం శ్రమించే వారు నిజంగా దైవ స్వరూపులని, వారు లేని సమాజం ఊహించలేమని వైద్యులను ప్రశంసించి, ప్రత్యేకంగా వారిని సన్మానించారు. పారమిత పాఠశాలల అధినేత డా॥ ఇనుగంటి ప్రసాదరావు వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డా॥ ఇనుగంటి ప్రసాదరావుతో పాటు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి. యు. యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్స్ గోపికృష్ణ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, కీర్తన, నాజిష్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సుల్తానాబాద్, జూలై 1: ( ప్రజా జ్యోతి )** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందించి, వాటి పంపిణీ, సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామం, సుల్తానాబాద్ మున్సిపాలిటీ 2వ వార్డులో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సుల్తానాబాద్ మండలం రెబ్బల్ దేవ్‌పల్లి గ్రామంలో జరుగుతున్న భూముల సర్వే పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బీఎల్‌వోలు ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందజేసి, ఫారాలు సక్రమంగా నింపేందుకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. సేకరించిన ఫారాల వివరాలను ఆలస్యం చేయకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షణకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయింపుకు



గురికాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం రెబ్బల్ దేవ్‌పల్లి గ్రామంలో భూముల సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్, సర్వేను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు యాకన్న, బషీరోద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు అమూల్యం

### వైద్యులను సత్కరించిన కాకతీయ స్మార్ట్ కిడ్స్ విద్యార్థులు

**కరీంనగర్ టౌన్,జూలై 1 (ప్రజాజ్యోతి )** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ విద్యార్థులు మెడికోవర్ ఆసుపత్రిని సందర్శించి వైద్యులకు పుష్పగుచ్ఛాలు అందజేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో వైద్యుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొంటూ వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి వైద్యులు విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలి,



వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల అభినందనలకు వైద్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు మెడికోవర్ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్గోను ప్రైవేటు పరం చేస్తే ఉద్యమమే

### – సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**కరీంనగర్ కలెక్టరేట్, జులై 1 (ప్రజాజ్యోతి )** లాభాల బాటలో నడిచే ఆర్టీసీ కార్గోను ప్రైవేట్ పరం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూడడం సిగ్గుచేటైన చర్య అని వెంటనే ఆర్టీసీ కార్గో ప్రైవేట్ పరం చేసే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత ప్రభుత్వం ఆర్టీసీ నష్టపోతుందనే ఉద్దేశముతో ఆర్టీసీలో కార్గోను ప్రవేశపెట్టిందని దీని ద్వారా ఎన్నో లాభాలు ఆర్టీసీ గడిచిందని కానీ నేడు అదే కార్గో అప్పుల ఊబిలోకి పోయిందనే సాకుతో ఇప్పుడున్న ప్రభుత్వం ప్రవేట్ పరం చేయాలని కుట్రలకు పూనుకోవడం సిగ్గుచేట ఆయన చర్యని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం కార్గో ద్వారా ఏటా వంద నుంచి 120 కోట్ల రూపాయలు ఆర్టీసీకి ఆదాయం వస్తుందని దీనిని గతంలో జరిగినటువంటి టెండర్లలో 35 కోట్లకు ఒక ప్రైవేటు సంస్థకు టెండర్ అప్పగించడం చూస్తుంటే ఇందులో అవినీతి జరిగిందని అర్థమవుతుందన్నారు. ఆర్టిసి సంస్థను కాపాడాల్సినటువంటి పెద్దలే సంస్థను పూర్తిగా నష్టాల్లో చూపించి మూసివేయాలని కుట్రలకు పూనుకోవడం సిగ్గు మాలిన చర్యని ఆయన విమర్శించారు. కొత్తగా ఏర్పాటు అయిన అగ్రిమె ంట్ ఈ ఆగస్టు ఒకటి నుంచి అమలయ్యే అవకాశం ఉందని దీంతో కార్గో పై ఆధారపడ్డ దాదాపు 500 మందికి పైగా హమాలీల బతుకులు రోడ్డున పడే ప్రమాదం కూడా ఉందని



ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కార్గో ప్రైవేటీకరణను నిలిపివేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని పంజాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పంటల మార్పిడికి ప్రభుత్వ విప్ విజయ రమణారావు ఆదర్శం

## – సొంత పొలంలో 3 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు శ్రీకారం

సుల్తానాబాద్, జూలై 1 (ప్రజా జ్యోతి): రైతులకు పంటల మార్పిడిపై సూచనలు చేయడమే కాకుండా, తానే స్వయంగా అమలు చేసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదర్శంగా నిలిచారు. ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన సొంత మూడు ఎకరాల వ్యవసాయ భూమిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి బుధవారం ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ.. రైతులను లాభదాయక పంటల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆయిల్ పామ్ సాగు చేపట్టినట్లు తెలిపారు. రైతును రాజుగా చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయం లభిస్తుందని చెప్పారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 2.47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేసి రాష్ట్రంలోనే రికార్డు నెలకొల్పినట్లు తెలిపారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా 31 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు



చేసినట్లు చెప్పారు. జిల్లాలో రైతులకు యూరియా కొరత తలెత్తకుండా ఇప్పటికే 25 వేల మెట్రిక్ టన్నుల నిల్వలు సిద్ధంగా ఉంచామని, అవసరమైతే మరింత యూరియా అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. ఒంటరి మహిళలకు పూర్తి సబ్సిడీపై ఆయిల్ పామ్ మొక్కలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎమ్మార్వో, ఆయిల్ పామ్ అధికారులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు కౌన్సిలర్లు, రైతులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

## – పూర్వ విద్యార్థులకు అపూర్వ సత్కారం



కరీంనగర్ టౌన్, జూలై 1 (ప్రజాజ్యోతి) స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వివిన్నార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ప్రముఖ వైద్యుడు డాక్టర్ బి.సి. రాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, ప్రతి ఒక్కరూ సంతోషకరమైన జీవితం గడపాలని, తమ లక్ష్యాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సాధించాలని కోరుకుంటారని, ఆ కలలను నెరవేర్చడంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సమాజ అభివృద్ధిలో వైద్యుల పాత్ర వెలకట్టలేనిదని, ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వారు చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. డాక్టర్లు అందించే సేవలు అనేక కుటుంబాలకు కొత్త జీవితాన్ని ప్రసాదిస్తాయని, అందుకే వారిని ప్రాణరక్షకులు, ఫ్రంట్ వారియర్స్‌గా సమాజం గౌరవిస్తోందని కొనియాడారు. అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి ప్రస్తుతం వివిధ వైద్య కళాశాలల్లో మెడిసిన్ పూర్తిచేసిన పూర్వ విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి సమాజానికి సేవ చేయాలని వారికి ఆకాంక్షలు తెలిపారు. డాక్టర్లు, చార్టెడ్ అకౌంటెంట్ల విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు పలు నాటికలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మల్కాపేటలో వడ్ల పైసల కోసం రైతుల ధర్నా.

- ధాన్యం కుంభకోణం వల్ల అన్నదాతలకు ఇబ్బందులు
- పెట్టుబడుల కోసం పైసల్లేక రైతన్నల కష్టాలు
- మహిళ రైతులతో కలిసి ధర్నాకు దిగిన అన్నదాతలు

కొనరావుపేట, జూలై. 01 (ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గత రెండు నెలల క్రితం తాము విక్రయించిన వరి ధాన్యానికి సంబంధించిన డబ్బులు ఇంతవరకు బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం గ్రామంలోని ప్రధాన రహదారిపై రైతులంతా ఒక్కసారిగా బైఠాయించి నిరసన చేపట్టారు. "ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించాలి" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. రెండు నెలలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రాస్తారోకోతో



వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న కోనరావుపేట పోలీసులు, రెవెన్యూ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులతో మాట్లాడి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా బకాయిలు విడుదలయ్యేలా చూస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు తమ నిరసనను విరమించారు.

## నేడు జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల భూ పోరాటం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

### – తెలంగాణ రక్షణ సేన మండల ఇన్చార్జి కూర సురేష్



గంభీరావుపేట జూలై 1 (ప్రజా జ్యోతి); తెలంగాణ ఉద్యమకారుల భూహా కులు, పెండింగ్ సమస్యల సాధన కోసం జూలై 2న హైదరాబాద్ లోని ఉప్పల్ భగాయత్లో నిర్వహి ంచనున్న 'భూ పోరాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గంభీరావుపేట తెలంగాణ రక్షణ సేన నాయకులు కూర సురేష్ పిలుపునిచ్చారు, ఉద్యమకారుల సంక్షేమం, భూ హక్కుల పరిరక్షణ మరియు వారి సమస్యల పరిష్కారం కోసం ఈ పోరాటం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రక్షణ సేన నాయకురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఈ భారీ భూ పోరాట కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల నుండి మండలంలో జిల్లా వ్యాప్తంగా మరియు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసిన మార్కెట్ చైర్మన్



చొప్పదండి, జూలై 1 (ప్రజా జ్యోతి): చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యంను బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, 5వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యామ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మార్కెట్ కమిటీ సమస్యలు, వార్డులో చేపట్టాల్సిన పనులపై ఎమ్మెల్యేతో చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ తెలిపారు.

## మహిళా సంఘ భవనానికి భూమి పూజ



చొప్పదండి, జూలై 1 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో ఐకెపి మహిళా సంఘ భవన నిర్మాణానికి సర్పంచ్ లక్ష్మి భూమయ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు శాశ్వత వసతి కల్పించే ఈ భవనం నిర్మాణం మహిళల సాధికారతకు, సంఘాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైన సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వార్డు సభ్యులు, ఐకెపి మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**– మంథని పిఏసీఎస్ పర్సన్ ఇంచార్జీ కొత్త శ్రీనివాస్**



**మంథని, జూలై 01 (ప్రజాజ్యోతి):** ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మంథని పిఏసీఎస్ పర్సన్ ఇంచార్జీ కొత్త శ్రీనివాస్ కోరారు. బుధవారం మంథని మండలం పుట్టపాక గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులకు ఎస్ఐఆర్ ఫారాలను అందజేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంథని పిఏసీఎస్ పర్సన్ ఇంచార్జీ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ఎస్ ఐ ఆర్ ఫారాల ద్వారా తమ ఓటు హక్కును తప్పకుండా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. గ్రామంలోని యువతీ యువకులు, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరుగా నమోదు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రాజబాబు. ఉప సర్పంచ్ ఎడ్ల శ్రవణ్ కుమార్, వార్డు సభ్యులు కన్నూరి సుదర్శన్, కన్నూరి వసుంధర సదానందం. బిఎల్ఓ కన్నూరి శ్రీలత, కొమ్ము శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శీలం ప్రభాకర్, ఆకుల సురేష్, మిట్ట కొమురయ్య, కొత్త సతీష్ పాల్గొన్నారు.

## ధర్మారం లో నూతన గ్రామపంచాయితీ భవననికి భూమి పూజా

**– సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ**



**కొనరావుపేట, జూన్.1(ప్రజాజ్యోతి)**కొనరావు పేట మండలం ధర్మారం గ్రామంలో నూతనంగా నిర్మించబోయే గ్రామపంచాయతీ భవనానికి సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ,భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో తమ వంతు కృషి కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెలిశాల శ్రీనివాస్ , వార్డు సభ్యులు కేసరి కావేరి,పొన్నం లక్ష్మీ,తంగళ్ళపల్లి సంధ్య,నక్కపర్షరామ ంలు,గంగుల ప్రశాంత్,దువ్వల అజయ్,పంచాయతీ కార్యదర్శి మనీషా,గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# కోరా జాన్సన్, ఏఎన్‌సీ పాఠశాలల్లో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్,జూలై 1 (ప్రజాజ్యోతి )** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కోరా జాన్సన్, ఏఎన్‌సీ పాఠశాలల్లో డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డాక్టర్స్ డేకు సంబంధించిన నృత్యాలు, నాటికలు, వైద్యుల గొప్పతనాన్ని తెలియజేసే ప్రసంగాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. భారతదేశ ప్రముఖ వైద్యుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ భిధాన్ చంద్ర రాయ్ జన్మదినం, వర్ధంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్యులు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే నిజమైన సేవకులని, అనారోగ్య సమయంలో తమ విశ్రాంతిని పక్కనపెట్టి పగలు–రాత్రి తేడా లేకుండా రోగులకు సేవలు అందిస్తారని




కొనియాడారు. వారి అంకితభావం, కృషి, మానవత్వం సమాజానికి ఆదర్శప్రాయమని అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం వైద్యుల సేవలను గుర్తించి వారికి కృతజ్ఞతలు తెలియజేసే ప్రత్యేకమైన రోజని పేర్కొన్నారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని సూచించారు. "వైద్యుడు దేవుని రూపం" అనే మాట వారి సేవలకు నిదర్శనమని ప్రశంసించారు.

# ఆర్జీ–3లో ఉత్పత్తి జోష్.. డిస్పాచ్‌లో బ్రేక్!



**– బొగ్గు ఉత్పత్తిలో సత్తా చాటిన ఆర్జీ–3**

**– అడ్రియాల ప్రాజెక్టు పనితీరు ఆశాజనకం**

**– వార్షిక లక్ష్యాలకు కీలకంగా మారనున్న డిస్పాచ్**

**రామగిరి, జూలై 01 (ప్రజాజ్యోతి):** ఆర్జీ–3 ఏరియాలో జూన్ నెలలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను మించి నమోదైనప్పటికీ, సమీకృత గణాంకాలు, బొగ్గు డిస్పాచ్‌లో ఇంకా మెరుగుదలకు అవకాశం ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. సెంటినరీ కాలనీలోని ఆర్జీ–3 జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్జీ–3 జీఎం సుంకర మధుసూదన్, అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు జీఎం కొలిపాక నాగేశ్వరరావు జూన్ నెల ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఆర్జీ–3 ఏరియా జూన్ నెలలో 2.45 లక్షల టన్నుల నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి 3.34 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 136 శాతం లక్ష్యసాధన నమోదు కాగ, ఇందులో ఓసీ–1 గని 244 శాతం, ఓసీ–2 గని 112 శాతం సాధించడం విశేషం. నెలవారీ లక్ష్యాల పరంగా చూస్తే అధికారులు, కార్మికుల పనితీరు ప్రశంసనీయం. అయితే నెలాఖరు వరకు సమీకృతంగా 8.85 లక్షల టన్నుల లక్ష్యానికి 10.05 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 114 శాతం సాధించినప్పటికీ, గత ఏడాది ఇదే కాలంలో నమోదైన 14.94 లక్షల టన్నుల ఉత్పత్తితో పోలిస్తే ఈ ఏడాది ఉత్పత్తి తక్కువగా ఉండటం గమనార్హం. దీంతో నెలవారీ విజయాన్ని కొనసాగిస్తూ వార్షిక ఉత్పత్తి స్థాయినిపి పెంచాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఓవర్‌బర్డెన్ రిమూవల్ లో జూన్ నెలలో కంపెనీ షవెల్స్ ద్వారా 10.50 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి 10.72 లక్షల క్యూబిక్ మీటర్లు పూర్తి చేసి 102 శాతం సాధించారు. అలాగే ప్రైవేట్ ఓబీ కంపెనీలు 13 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి 16.68 లక్షల క్యూబిక్ మీటర్లు పూర్తి చేసి 128 శాతం నమోదు చేశాయి. కంపెనీ ఓవర్ బర్డ్ అండ్ రిమూవల్ తో పాటు ఆఫ్‌లోడింగ్ కలిపి 23.50 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి 27.40 లక్షల క్యూబిక్ మీటర్లు పూర్తి చేసి 117 శాతం లక్ష్యసాధన నమోదైంది. జూన్‌లో మెరుగైన పనితీరు కనబరిచినా, సమీకృత లక్ష్యాల్లో వెనుకబాటు కొనసాగుతుండటం నిర్వహణ మరింత దృష్టి పెట్టాల్సిన అంశంగా కనిపిస్తోంది. బొగ్గు డిస్పాచ్‌లో పరిస్థితి మరింత ఆందోళన కలిగిస్తోంది. జూన్ నెలాఖరు వరకు సీహెచ్పీ రోడ్డు మార్గం ద్వారా 17.07 లక్షల టన్నుల బొగ్గు డిస్పాచ్ చేయగా, గత ఏడాది ఇదే కాలంలో 18.06 లక్షల టన్నులు డిస్పాచ్ చేశారు. అంటే ఉత్పత్తి పెరిగినా, అదే స్థాయిలో బొగ్గు తరలింపు జరగకపోవడం గమనించాల్సిన విషయం. గనుల్లో ఉత్పత్తి పెరగడం ఒక్కటే సరిపోదని, వినియోగదారులకు సకాలంలో బొగ్గు చేరేలా రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా శ్రీనిర్వహించాల్సిన అవసరం ఉందని గణాంకాలు సూచిస్తున్నాయి. ఇదే సమావేశంలో అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు జూన్ నెల ఉత్పత్తి వివరాలను ఏఎల్పీ జీఎం కొలిపాక నాగేశ్వరరావు వెల్లడించారు. ప్రాజెక్టుకు నిర్దేశించిన 15,400 టన్నులప్ లక్ష్యానికి 20,228 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 131 శాతం లక్ష్యసాధన సాధించినట్లు తెలిపారు. గత ఏడాది ఇదే నెలలో 15,400 టన్నుల లక్ష్యానికి 12,405 టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసి 81 శాతం సాధించగా, ఈ ఏడాది 131 శాతం సాధించడం ప్రాజెక్టు పనితీరులో గణనీయమైన మెరుగుదలకు నిదర్శనంగా నిలిచింది. లాంగ్‌వాల్ సాంకేతికతతో ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతున్న సంకేతాలు ఈ గణాంకాల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తంగా చూస్తే జూన్ నెలలో ఆర్జీ–3 ఏరియా, అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులు ఉత్పత్తి పరంగా మంచి ఫలితాలు సాధించినప్పటికీ, సమీకృత ఓవర్ బర్డెన్ రిమూవల్ లక్ష్యాలు, బొగ్గు డిస్పాచ్‌లో ఇంకా మెరుగుదలకు అవకాశం ఉంది..

# రెండు కులాల గొడవను పార్టీలకు అంటించవద్దు

– తెలంగాణ యువజన సంఘాల సమితి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సర్పంచ్ సొల్లు



**తిమ్మాపూర్, జులై 1 ( ప్రజాజ్యోతి )** సంఘాల పేరు చెప్పి గ్రామాల్లో గొడవలు రెచ్చగొట్టే నాయకులపై పోలీసులు సుమోటోగా కేసులు నమోదు చేయాలని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపూర్ గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ బుధవారం నాటి మీడియా సమావేశం లో కోరారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామం లో ఎల్లమ్మ బోనాల సందర్భంగా రెండు కులాల మధ్య ఇటీవల జరిగిన చిన్న గొడవ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వరకు వెళ్ళిందని అన్నారు. ఈ క్రమంలో వాస్తవంగా జరిగిన గొడవ లో సంబంధం ఉన్నవారిపై, గొడవ లో పాల్గొన్న వారిపై చట్ట ప్రకారం పూర్తి స్థాయిలో విచారణ జరిపి భాద్యులపై కేసులు నమోదు చేయుటకు సమర్థమైన కరీంనగర్ జిల్లా పోలీస్ యంత్రాంగం ఉన్నదని తెలిపారు. కాగా గొడవ కు సంబందించిన పూర్తి విషయాలు తెలవని బయటి వ్యక్తులైన తెలంగాణా శ్యామ్ అలియాస్ పగిడిపల్లి శ్యామ్, కేవిపిఎస్ సంఘం నాయకులు గా చలామణి అవుతూ దందాలు చేసే తిప్పారపు సురేష్,మార్వాడి సుదర్శన్, సోషల్ మీడియా వేదిక గా నిరంతరం హిందువులపై విషం చీమ్మే రెంజర్ల రాజేష్ అనే వ్యక్తులు కొత్తపల్లి గొడవ ను రాష్ట్రం లోని రెండు కులాల మధ్య చిచ్చురేపాలని ప్రయత్నం చేశారని ఆరోపించారు. అలాగే పార్టీలకు సంబంధం లేకున్నా కూడా గ్రామంలోకి వచ్చి పత్రికా సమావేశాలు నిర్వహించి గ్రామాల్లో ఉన్నటువంటి సుహృద్భావ వాతావరణాన్ని చెడగొట్టే కుట్రలు పన్నుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కేంద్ర మంత్రి బండి సంజయ్ లకు సంబంధం లేకున్నా కూడా అసభ్య పదజాలంతో దూషించిన తెలంగాణ శ్యామ్, రేంజర్ల రాజేష్ లపై అలాగే పార్టీలకు,హిందూ సంస్థ లకు సంబంధం లేకున్నా కూడా ఆదారం లేకుండా ఆరోపణలు చేస్తున్న కేవీపిఎస్ సంఘం పేరుతో మీడియా సమావేశాలు నిర్వహించిన తిప్పారపు సురేష్, మార్వాడి సుదర్శన్ లపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. సబ్బండ వర్ణాలతో కలిసి మెలిసి ఉండే వారి మధ్య చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు సహనంతో పరిష్కారం చేసుకోవాలని లేదంటే చట్టం ముందుకు వెళ్లాలని సూచించారు. గొడవకు, గ్రామానికి సంబంధం లేని బయటి వ్యక్తులు వచ్చి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినప్పుడు ప్రజలు సంవయవనం పాటించాలని కోరారు. రెండు కులాల మధ్య జరిగిన గొడవను రాజకీయ పార్టీలకు అంటించి చలి మంటలు కాచుకునే వ్యక్తులను గ్రామాల్లోకి రానివ్వకుండా గ్రామస్తులు ఏకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్,పిట్టల మహేష్,జాడీ రాజు, కొంకటి గణేష్,మద్దూర్ మహేందర్, బోయిని అభిషేక్ వర్మ, ఉన్నారు.

# వామ్మో కుక్కలు..!

- – కోరుట్లలో వీధికుక్కల బీభత్సం
- – పెద్ద మస్జీద్ వెనుక ప్రాంతంలో తీవ్ర భయాందోళన
- – బాయ్స్ హైస్కూల్, బ్రిలియంట్ స్కూల్, మస్జీద్‌కు వెళ్లే దారుల్లో కుక్కల సంచారం
- – ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



**కోరుట్ల, జూలై 01 ప్రజాజ్యోతి** కోరుట్ల పట్టణంలోని పెద్ద మస్జీద్ వెనుక ప్రాంతంలో వీధికుక్కల సంచారం రోజురోజుకూ పెరుగుతూ స్థానిక ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా బాయ్స్ హైస్కూల్, బ్రిలియంట్ స్కూల్, పెద్ద మస్జీద్‌కు వెళ్లే ప్రధాన దారుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు పాదచారులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో స్కూల్ విద్యార్థులు, నమాజ్‌కు వెళ్లే భక్తులు, ఉద్యోగులు, వాకింగ్‌కు వచ్చే ప్రజలు ఈ మార్గంలోనే ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. అయితే గుంపులుగా తిరుగుతున్న వీధికుక్కలు ఒక్కసారిగా మొరగడం, వెంటపడడం వంటి ఘటనలతో ప్రజలు భయపడుతూ ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్నారులు ఒంటరిగా వెళ్లేందుకు భయపడుతున్నారని, వృద్ధులు కూడా ఈ దారిలో నడవడానికి వెనుకాడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. గతంలో పలు ప్రాంతాల్లో వీధికుక్కల దాడులతో చిన్నారులు గాయపడిన ఘటనలను గుర్తు చేస్తూ, అలాంటి దుర్ఘటనలు జరగకముందే అధికారులు అప్రమత్తం కావాలని వారు కోరుతున్నారు. పట్టణంలో వీధికుక్కల సంఖ్యను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట కుక్కలను పట్టుకుని సురక్షిత కేంద్రాలకు తరలించాలని, ప్రజలకు భద్రత కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, ప్రార్థనా స్థలాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా ముందస్తు చర్యలతో ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

– ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**కథలాపూర్, జులై 1(ప్రజాజ్యోతి):** మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని గంభీర్పూర్ గ్రామంలో బుధవారం మహిళా సంఘాల భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గంభీర్‌పూర్‌లో మూడు మహిళా సంఘాలకు భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా సంఘాలకు రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధి పనులతో పాటు ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు, తొట్ల అంజయ్య, కాంగ్రెస్ యూత్ నాయకులు రాధా కృష్ణ, భైర మల్లేష్, దేవ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మ నిస్తారు...!



**రాయికల్, జూలై 01 (ప్రజా జ్యోతి)** తల్లిదండ్రులు జన్మనిస్తే... వైద్యులు పునర్జన్మ నిస్తారని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు .బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శశికాంత్ రెడ్డి,డాక్టర్ రజిత,డాక్టర్ సృజన,డాక్టర్ శ్రీకాంత్ ,డాక్టర్ అనిల్,డాక్టర్ అఖిల,డాక్టర్ ఉదయ్ కుమార్,శ్వేత లను సాల్వాల,మెమోటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యరంగంలో డాక్టర్ల నిస్వార్థ,అమూల్యమైన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం నూతన లయన్స్ క్లబ్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా జెండా ఆవిష్కరించి సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. పట్టణంలోని ఇటిక్యాల్ క్రాసింగ్ వద్ద ఉదయం డయాబెటిక్ క్యాంపు,నేషనల్ పోస్టల్ వర్కర్స్ డే,చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా రాయికల్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగస్తులను,చార్టెడ్ అకౌంటెంట్లను సాల్వాల,మెమెంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి, చార్టెడ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు,క్లబ్ సభ్యులు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కాటిపెల్లి రామ్ రెడ్డి,కొమ్ముల ఆదిరెడ్డి,నిమ్మల వెంకట్ రెడ్డి,బొడ్గం అంజిరెడ్డి,ఆడెపు రాం ప్రసాద్,మండలోజు శ్రీనివాస్,బొమ్మకంటి నవీన్,కుర్మ సుదర్శన్,సామల్ల సత్యనారాయణ,పులి రమేష్,వాసం రాజేందర్,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల దందా..!

- తల్లిదండ్రులపై కొనుగోలు ఒత్తిడి
-- నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లోనే విక్రయాలు
-- పట్టించుకోని విద్యాశాఖ
- రామడుగు మండలంలో వెలుగుచూస్తున్న పుస్తకాల వ్యాపారం...
- బయట కొనుగోలు చేసిన పుస్తకాలను నిరాకరిస్తున్న పాఠశాలలు..
- వేల రూపాయల అదనపు భారం మోస్తున్న తల్లిదండ్రులు...
- తనిఖీల్లో అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారులు..
- కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్



**రామడుగు, జూలై 1 (ప్రజా జ్యోతి):** కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో రామడుగు మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల విక్రయం జోరుగా సాగుతోంది. విద్యాశాఖ నిబంధనలను పక్కనబెట్టి పాఠశాలల ప్రాంగణంలోనే పుస్తకాలు, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్ విక్రయిస్తూ, వాటిని తప్పనిసరిగా అక్కడే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తల్లిదండ్రులకు బయట మార్కెట్‌లో తక్కువ ధరకు పుస్తకాలు లభించే అవకాశం ఉన్నప్పటికీ, "పాఠశాల ద్వారా ఇచ్చే పుస్తకాలే తీసుకోవాలి", "బయట కొనుగోలు చేసినవి అనుమతించం" అంటూ కొన్ని పాఠశాలలు పరోక్షంగా ఆంక్షలు విధిస్తున్నాయని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో ఒక్కో విద్యార్థిపై రూ. 8 వేల నుంచి రూ. 20 వేల వరకు అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదనపు పుస్తకాలతో విద్యార్థులపై ఒత్తిడి పడే అవకాశం ఉన్నదని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**- తల్లిదండ్రుల ఆవేదన**

"పిల్లల చదువు కోసం ఎంత ఖర్చైనా చేస్తాం. కానీ అవసరం లేని పుస్తకాలను బలవంతంగా కొనిపించడం సరైంది కాదు. బయట తక్కువ ధరకు దొరికినా కొననివ్వడం లేదు. ఇది విద్య పేరుతో వ్యాపారం అవ్వడంతో అప్పు తెచ్చి మరి కొనుగోలు చేయాల్సి అని పలువురు తల్లిదండ్రులు సంబంధిత అధికారులతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యా



సంవత్సరం ప్రారంభమై నిలగడుస్తున్న ప్రైవేటు పాఠశాలల్లో కనీస తనిఖీలు లేకపోవడం మరి దేనికి సంకేతమో అని చర్చించుకుంటున్నారు.

**- నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు**

విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం పాఠశాలలు పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రి విక్రయ కేంద్రాలుగా వ్యవహరించకూడదు. తల్లిదండ్రులు తమకు నచ్చిన దుకాణంలో కొనుగోలు చేసుకునే స్వేచ్ఛ కల్పించాలి. అయితే మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఈ నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ప్రతి ఏడాది ఇలాంటి ఫిర్యాదులు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ విఫలమవుతోందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**- అధికారుల వివరణ**

ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) మాట్లాడుతూ, "పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయాలు జరిగినట్లు ఇప్పటివరకు ఫిర్యాదు రాలేదని ఫిర్యాదులు వస్తే వెంటనే విచారణ చేపడతామన్నారు. తప్పులు నిర్ధారణ అయితే సంబంధిత పాఠశాలలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం" అని సమాధానం ఇచ్చారు.

**- తల్లిదండ్రుల డిమాండ్**

రామడుగు మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, పుస్తకాల బలవంతపు విక్రయాలను అరికట్టాలని, తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు, తల్లిదండ్రుల సంఘాలు కోరుతున్నాయి. విద్యను వ్యాపారంగా కాకుండా సేవగా అందించేలా ప్రైవేటు పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. మరి ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోకుంటే కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామన్నట్లు తెలిసింది. మరి దీనిపై విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు చేపడతారు వేచి చూడాల్సిందే మరి.....!

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలి

**- ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- సిరిసిల్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై -01 (ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 33 వార్డులో నాగుల లక్ష్మి, నాగుల మనోహర్ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. క్షేత్ర స్థాయి లో ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి.. హౌసింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కూలీలను, ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ ను అందుబాటులో పెట్టుకొని పనుల్లో వేగం పెంచాలని తెలిపారు. హౌసింగ్ అధికారులు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా పాల్గొన్నారు.

# నిరుపేదలకు పక్క ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి



**- సీపీఐ పట్టణ కార్యదర్శి కిరణ్ కుమార్.**

**జగిత్యాల, జూలై 1, (ప్రజా జ్యోతి).** నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీపీఐ జగిత్యాల పట్టణ కార్యదర్శి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి పేదలకు పక్కా ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రాజ గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములు, భూదాన్ భూముల్లో నిరుపేదలు నిర్మించుకున్న గుడిసెలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేసి, పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ స్థలాలు, భూదాన్ భూముల్లో నివాసం ఏర్పరుచుకున్న గుడిసెలను తొలగించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో పేర్కొన్న జీవించే హక్కును ఉల్లంఘించడమేనని అన్నారు. ప్రభుత్వం నిరుపేదల పక్షాన నిలిచి వారికి భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెన్న మహేష్, గుండారపు ధర్మయ్య, కోరుకంటి శ్రీనివాస్, అతిక్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఐజేయు కృషితో జర్నలిస్టు పిల్లలకు 50% ఫీజు రాయితీ

**–సర్క్యులర్ జారీ చేసిన జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు.**

**– ఐజేయూ జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్ రావు.**



**జగిత్యాల, జూలై 1,(ప్రజా జ్యోతి).** టియుడబ్ల్యూజే–ఐజేయు కృషితో జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల ఫీజుల్లో 50 శాతం రాయితీ లభించిందని జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా సమీపంలో ఉన్న టియుడబ్ల్యూజే–ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జిల్లా కార్యవర్గంతో కలిసి సుమారు 550 మంది సభ్యుల కుటుంబాల వివరాలను సేకరించి, చిన్నపిల్లలు ఉన్న జర్నలిస్టుల కోసం ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్, ప్రత్యేక జీవో లేకపోయినా మానవతా దృక్పథంతో జిల్లాలోని ప్రైవేటు విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని సర్క్యులర్ జారీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇందుకు జిల్లా కార్యవర్గం తరపున కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టు పిల్లలకు ఈ రాయితీ అందేలా ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలతో కూడా చర్చలు జరుపుతామని చెప్పారు. ఈ విషయంలో ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే జిల్లా కార్యవర్గం దృష్టికి తీసుకురావాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యల పరిష్కారానికి తమ కార్యవర్గం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. కొందరు సభ్యులు ప్రస్తుత కార్యవర్గం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జర్నలిస్టుల కుటుంబాలకు అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు జిల్లా వైద్యశాఖ అధికారులతో చర్చలు జరిపామని, త్వరలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. అలాగే యూనియన్ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని, ఇప్పటికే ఈ ప్రక్రియ 85 శాతం పూర్తయిందని, మిగిలిన వారు తమ వివరాలను జిల్లా బాధ్యులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహాయ కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు సంబు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ లో ఎమ్మార్పీఎస్ గో టు విలేజ్ కార్యక్రమం,



**ఎండపల్లి, జులై 01, ప్రజా జ్యోతి** మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఉమ్మడి వెల్గటూర్ ఎంఆర్ పి ఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన గో టు విలేజ్ 40 డేస్ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమల గంగారం మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ హాజరై, అనంతరం వారు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కోరుకున్న కల నెరవేరాలంటే చదువు ఒక్కటే మార్గమని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారా లభించే అవకాశాలపై గ్రామీణ యువతకు అవగాహన కల్పించడమే ధ్యేయంగా, ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గద్దెలు, కమిటీలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కార్యక్రమం ముందుకు సాగుతుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు, యువత పాల్గొన్నారు,

# వెల్జిపూర్లో పోషమ్మ బోనాలు



**ఇల్లంతకుంట జూలై 1 (ప్రజజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వెల్జిపూర్ గ్రామంలో బుధవారం రోజు మున్నూరుకపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు మహిళలు బోనాలను ఎత్తుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు యువత డప్పు చప్పుళ్ళతో నృత్యాలు చేస్తూ కేరింతలు కొట్టారు రైతులు అమ్మవారికి సకాలంలో సంవృద్ధిగా వర్షాలు కురవాలని పంటలు సజావుగా పండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉడుతల వెంకన్న మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు అవిశెట్టి రామచంద్రం బి జే పి నాయకుడు దేశెట్టి శ్రీనివాస్యదయ చెంద్రయ్య కమతం శ్రీనివాస్ వెంకటేశం భూమేష్ చందు నాగరాజు శ్రీకాంత్ కులబంధవులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలి

**– ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**– సిరిసిల్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై –01 (ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 33 వార్డులో నాగుల లక్ష్మీ, నాగుల మనోహర్ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి.. హౌసింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కూలీలను, ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ ను అందుబాటులో పెట్టుకొని పనుల్లో వేగం పెంచాలని తెలిపారు. హౌసింగ్ అధికారులు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# ఎగ్లస్పూర్ లో మహిళ సంఘ భవనానికి భూమి పూజ

**– సర్పంచ్ పసుల పోచయ్య**

**కొనరావుపేట, జూలై.1(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం ఎగ్లస్పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించే మహిళా సంఘ భవన నిర్మాణానికి సర్పంచ్ పసుల పోశయ్య, భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. మహిళాల అభివృద్ధి మరియు సాధికారత కోసం మహిళా సంఘ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి వివిధ శిక్షణ కార్యక్రమలు చేపట్టడానికి ఈ భవనం ఎంతో దోహదపడుతుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో తమ వంతు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం మహిళా సంఘ సభ్యులు గ్రామపంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఏఈ మహిళా సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రామడుగులో ఫ్యాక్టరీ పై టాస్క్ ఫోర్స్, ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు...

## – 75 కిలోల సోయా చాంక్స్,16 నంద్యాల రఫ్ బ్రాన్ సిస్




**రామడుగు, జులై 01 (ప్రజా జ్యోతి)** రామడుగు మండలంలోని దేశరాజు పల్లి గ్రామంలో ఉన్న మెగా ఇండస్ట్రీస్ ( వి ఎస్ బ్రాండ్) సోయా చంక్స్ తయారీ ఫ్యాక్టరీ పై టాస్క్ ఫోర్స్ పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా బుధవారం దాడులు నిర్వహించారు. ఇట్టి తనిఖీల్లో మానవ వినియోగానికి ఉద్దేశించిన సోయా చంక్స్(మిల్ మేకర్) తయారీలో జంతువుల దాన ఉపయోగించే రఫ్ బ్రాన్ కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. అనంతరం ఫ్యాక్టరీలో ఉన్న 755 కిలోల సోయా చంక్స్,1600 కిలోల రఫ్ బ్రాన్ ను సీజ్ చేసి నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షకై నిమిత్తం ప్రభుత్వ ప్రయోజనాలకు పంపించారు. ల్యాబ్ నివేదిక ఆధారంగా సంబంధిత చట్టాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన ఆహార ప్రాంతాల తయారీ విగ్రహాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఇక్కడ టాస్క్ ఫోర్స్ ఆర్.ఎస్.ఐ శ్రీకాంత్, ఫుడ్ సేఫ్టీ అధికారులు అంకిత్ రెడ్డి, రోహిత్ రెడ్డి, కానిస్టేబుళ్లు సాయి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అధికారుల రిలే నిరాహార దీక్షకు బీసీ – ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘీభావం



**రామగిరి, జూలై 01 (ప్రజాజ్యోతి) :** ఆర్.జి–3 ఏరియా అండ్ ఏపీఏ సీఎంఓఐ ఆధ్వర్యంలో అధికారులు చేపట్టిన మూడో రోజు రిలే నిరాహార దీక్షకు సింగరేణి బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ఏరియా ప్రధాన కార్యదర్శి నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ అధికారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో ఉద్యోగులందరికీ యాజమాన్యానికి వారధిగా పనిచేసే అధికారులకే ఇప్పటికీ పూర్తి స్థాయిలో న్యాయం జరగకపోవడం విచారకరమన్నారు. స్వయంప్రతిపత్తి కలిగిన సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం పెరగడంతో అధికారుల ఆర్థిక, సేవా సంబంధిత సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ లైజన్ ఆఫీసర్ కిషన్, నాయకులు దేవ శ్రీనివాస్, బత్తుల రమేష్, జక్కుల దామోదర్ రావు, ఉయ్యాల కుమార్, ఇసంపల్లి రమేష్, బుడిగ క్రాంతి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, గీరవేణి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయాలి

## కామ్రేడ్ బోయిని తిరుపతి సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి



**తిమ్మాపూర్, జులై 1 (ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తిమ్మాపూర్ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో తాసిల్దారు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొనగంటి కేదారి బోయిని తిరుపతి లు మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాలలో నిజమైనటువంటి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదు పూర్తిగా గుడిసెలు రేకులలో ఉండే అటువంటి వారు కూడా ఇంకా ఉన్నారు వారిని గుర్తించి తక్షణమే వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అలాగే అర్హులైనటువంటి నిరుపేదలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలలో మరియు వెనుకబడిన ఓసి కులాలలో కూడా చాలామంది ఉన్నారు వీరికి ఇప్పటికీ ఇందిరమ్మ ఇల్లు రాకపోవడం శోషనీయం కావున గ్రామాలలో ఒకే నాయకుని మాటమీద నిర్ణయాలు జరుగుతున్నాయి అలా కాకుండా ఇందిరమ్మ కమిటీలు వాడ వాడల తిరిగి నిజమైన లబ్ధిదారులను గుర్తించి నివేదిక తయారుచేసి పైకి పంపగలరు దీనిమీద ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే గారు ప్రత్యేక దృష్టి సారించి నిజమైన నిరుపేదలకు న్యాయం చేయగలరు అని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొన్నగంటి కేదారి తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి మండల కోశాధికారి వంగల భాస్కర్ రెడ్డి గ్రామ శాఖ కార్యదర్శి కాంతాల తిరుపతిరెడ్డి గంగిపల్లి శంకర్ రైతు సంఘం నాయకులు ఆవునూరి రమేష్ సిపిఐ నాయకులు కొంటూ శ్రీను, సముద్రాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనుల నుంచి వస్తూ విషాదం.. పైపు బిగుసుకుని రైతు మృతి



**వీణవంక, జూలై 1(ప్రజాజ్యోతి )** వీణవంక మండలంలోని ఘన్ముకుల గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న కొంక నర్సయ్య (65), పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి, ప్రమాదవశాత్తు మృతి చెందాడు. రూరల్ సీఐ పులి వెంకట్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం సుమారు 9:30 గంటలకు నర్సయ్య తన వ్యవసాయ భూమిలో పనులు ముగించుకుని సుమారు 20 అడుగుల పొడవున్న ప్లాస్టిక్ పైపును ద్విచక్ర వాహనంపై ఇంటికి తీసుకువస్తున్నాడు. పైపు కింద పడకుండా ఉండేందుకు దానిని కుడి భుజంపై పెట్టుకుని, మెడకు కాటన్ తువాలాతో కట్టుకున్నాడు. కొంత దూరం ప్రయాణించిన తర్వాత బలమైన గాలుల కారణంగా వాహనం అదుపుతప్పి, పైపు ముందు భాగం నేలను తాకడంతో నర్సయ్య కిందపడిపోయాడు. ఈ క్రమంలో పైపు మెలికలు తిరగడంతో మెడకు కట్టుకున్న తువాలా బిగుసుకుని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య కొంక సత్తమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తుల ఆహ్వానం

## – జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 01 ప్రజా జ్యోతి;** 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానిస్తుందని పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే జిల్లాలోని అర్హులైన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు జూలై 01, 2026 నుండి ఆగస్టు 31, 2026 లోపు ష్ట్రిజూం:7/వశ్రీఖఅ–స్తుఝఋజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డాక్టర్స్,డేసందర్భంగాపలువురుడాక్టర్లనుసన్మానించినమైవేములవాడ చారిటబుల్ ట్రస్ట్

## – ఆరోగ్యప్రదాతలనుగౌరవిస్తూసన్మానాలు



**వేములవాడ,జులై,0:ప్రజాజ్యోతి.** వైద్యులు ప్రాణదాతలు. అర్ధరాత్రి, అపరాత్రి అని తేడా లేకుండా వైద్య సేవలు అందజేస్తుంటారు. విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడే వైద్యులు భగవంతుడితో సమానమని భావిస్తుంటారు. ప్రముఖ డాక్టర్, పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ జన్మనదినం పురస్కరించుకుని ఆయన అందజేసిన విశిష్టవైద్య సేవలకు గుర్తింపుగా దేశవ్యాప్తంగా జూలై–1వ తేదీన డాక్టర్స్‌డేగా వ్యవహరిస్తారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని పలువురు డాక్టర్లను మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ తో పాటు పసుల శ్రీధర్ అన్నం నర్సయ్య మఠం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ నగరపాలక సంస్థలో 'సర్' ప్రక్రియపై పొలిటికల్ పార్టీలతో సమావేశం.

### – ఎస్ఐఆర్ వేగవంతంకు సహకరించాలి.

**కరీంనగర్ కార్పొరేషన్, జులై 1(ప్రజా జ్యోతి ):–** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం రోజు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. నగరపాలక సంస్థ పరిదిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ, వాటి స్వీకరణ, ఫీల్డ్ లెవల్ సమస్యలు తదితర అంశాల పై సుదీర్ఘంగా చర్చించారు. నగరపాలక సంస్థ పరిదిలో పారదర్శకమైన ఓటర్ జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో సహాకరించి... ఎస్ఐఆర్ పక్రియను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీస్కోవాలని సూచించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాటాడుతూ నగర పరిధిలో 'సర్' ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు మున్సిపల్, రెవెన్యూ యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని తెలిపారు. నగర వ్యాప్తంగా పోలింగ్ బూత్ ల ప్రకారం ఇప్పటి వరకు దాదాపు 80 శాతం ఎన్యుమరేషన్ ఫాంల పంపిణీ పూర్తైందని తెలిపారు. ఫాంల పంపిణీ వంద శాతం పూర్తైన బిఎల్ఓ లు పూర్తి స్థాయిలో పూరించిన దరఖాస్తులను స్వీకరించేలా చర్యలు తీసుకుంటున్నామని... బూత్ లెవల్ అధికారులకు ఎన్యుమరేషన్ ఫాంల స్వీకరణ పై ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఫీల్డ్ లెవల్ లో ఎలాంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి



తెచ్చేలా చూడాలన్నారు. ఓటరై ఉండి ఎన్యుమరేషన్ ఫాంలు అందని వారు బూత్ లెవల్ అధికారులను కలిసేలా ఓటర్లకు సూచనలు చేయాలన్నారు. అంతే కాకుండా ఎన్యుమరేషన్ ఫాంల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో హెల్ప్ డెస్కులను సందర్శించి సమస్యను పరిష్కరించేలా పార్టీల ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా సర్ ప్రక్రియ సాగుతోందని...ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. డబుల్, డూప్లికేట్ ఓట్ల తొలగింపు పై దృష్టి పెట్టాలన్నారు. మరణించిన వారి వివరాలను బూత్ లెవల్ అధికారుల సహకారంతో క్షుణ్ణంగా పరిశీలన చేసి తొలగించేలా సహాకరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి తప్పులు దొర్లకుండా సర్ ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సహకరించి... ప్రక్రియను వేగవంతం అయ్యేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు, మున్సిపల్ మరియు రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహం పరీక్షలు

**చొప్పదండి, జూలై 1 (ప్రజాజ్యోతి):** చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం వాకర్స్ గ్రౌండ్ లో వాకర్స్ కి మధుమేహం పై అవగాహన కల్పించి వారికి మధుమేహం పరీక్షలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చొప్పదండి మున్సిపాలిటీ చైర్పర్సన్ వడ్లురి సరిత శ్రీనివాస్ హాజరై ప్రజలకు సేవ చేస్తున్న ప్రభుత్వ వైద్యులు రాజగోపాల రావు, కీర్తన, సురెందర్,మణీదీప్, అర్జున్ తదితరులను సన్మానించారు. ప్రభుత్వ వైద్యులను సన్మానించడం అభినందనీయమని అన్నారు. రక్తదానం, ఉచిత కంటి శిబిరాలు, పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ, పేద విద్యార్థులకు, ఎక్కడైతే అవసరార్థులు ఉంటారో వారిని గుర్తించి వారికి సేవ చేయడం పరమావధిగా పెట్టుకొని పనిచేస్తున్న లయన్స్ క్లబ్ ను కూడా ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం పోస్టల్ వర్కర్స్ డే సందర్భంగా చొప్పదండిలోని పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్న పోస్టల్ సిబ్బందిని సన్మానించి వారి సేవలను ప్రశంసించారు. చార్టెడ్ అకౌంటెంట్ డే సందర్భంగా చొప్పదండిలోని చార్టెడ్ అకౌంటెంట్ కట్ల అరుణ్ ను సన్మానించి ప్రోత్సాహాన్ని అందించారు. కాగా లయన్స్టిక్ ఇయర్ ప్రారంభోత్సవం సందర్భంగా చొప్పదండి క్లబ్ లోని సభ్యులు




రెండు కార్యక్రమాలు చొప్పున 51 కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు వల్లాల జగన్ క్లబ్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వల్లాల జగన్, కార్యదర్శి దూస రాము, కోశాధికారి సిరిపురం రాజు, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ వల్లాల కృష్ణహరి, డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ కొల్లూరి ఆనందం, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ మహేశుని మల్లేశం, డిస్టిక్ జాయింట్ ట్రెజరర్ కొల్లూరి జితేందర్, మైక్రో క్యాబినెట్ సభ్యులు చింతల రవి, తొడుపునూరి లక్ష్మయ్య, తొడుపునూరి సత్యనారాయణ, నలుమాచు సుధాకర్, రాజేష్ పవర్, గొల్లపల్లి నరేష పాల్గొన్నారు.

## సైన్స్ మ్యూజియంను సందర్శించిన కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ కార్పొరేషన్, జులై 1(ప్రజాజ్యోతి ):–** "కరీంనగర్ జిల్లా సైన్స్ మ్యూజియం ఎంతో చారిత్రాత్మకమైందని...విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ఎంతో దోహదపడుతుందని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరంలోని చారిత్రాత్మక జిల్లా సైన్స్ మ్యూజియం ను బుధవారం రోజు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులతో కలిసి సందర్శించారు. ఇటీవలే ఈ మూజియంలో చేపట్టిన ఆధునీకరణ పనులు పూర్తి కావడంతో పనుల నాణ్యత, పురోగతిని పర్యవేక్షించి, నిశితంగా పరిశీలించారు. మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల సైన్స్ నమూనాలు, గ్యాలరీలు, ఏర్పాటు చేసిన మౌలిక వసతులను నిశితంగా పరిశీలించారు. చరిత్ర కలిగిన మ్యూజియంను విద్యార్థులకు, సందర్శకులకు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా పూర్తి చేసిన అధునీకరణ పనుల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ?ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... అన్ని రకాల వసతి సౌకర్యాలతో నూతనంగా అధునీకరించిన సైన్స్ మ్యూజియం ను సందర్శకులకు త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు. మ్యూజియంను ?పునఃప్రారంభానికి సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సైన్స్ మ్యూజియంకు వచ్చే విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెరిగేలా డిస్ప్లే గ్యాలరీ బోర్డులను ఏర్పాటు చేసి అన్ని రకాల మౌలిక సదుపాయాలను మ్యూజియంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కేజీ వీల్స్ తో. రోడ్లపై ట్రాక్టర్లు నడిపిస్తే. కఠిన చర్యలు.

### – ఎస్సై వెంకటేష్ ట్రాక్టర్ యజమానులకు వెల్లడి.

కాల్వ శ్రీరాంపూర్ జూన్ 1 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలం లో ని గ్రామాల్లో. రోడ్లపై కేజీ వీల్స్ తో ట్రాక్టర్లను నడిపిస్తే చట్టరీ త్య కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుం దని . ఎస్సై వెంకటేష్ ట్రాక్టర్ యజ మాను లకు బుధవారం రోజున సూచించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చర్యలు తప్పవని అన్నారు. సహకరించి రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.




## వేములవాడపట్టణమున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



**వేములవాడ:జులై,01:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మున్నూరు కాపు కులం లోని డాక్టర్స్ ని మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి వారికి మెమొంటోను అందజేసి వారికి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ప్రసాదం ను అందజేశారు. అనంతరం డాక్టర్ వృత్తి యొక్క గొప్పతనం డాక్టర్స్ సమాజానికి చేస్తున్న సేవల గురించి కొనియాడారు మున్నూరు కాపు కులంలో ఇంత మంది పవిత్రమైన డాక్టర్ వృత్తిలో ఉండడం ఎంతో గొప్పనైన విషయమని మున్నూరు కాపు కార్యవర్గం తెలియజేసినది. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ మున్నూరు కాపు కులం లోని డాక్టర్స్, వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యులు, కుల బాంధవులు పాల్గొన్నారు

## వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో చేకూర్తి నవీన్ కూ ఘన సన్మానం



**వేములవాడ,జులై,01:ప్రజాజ్యోతి.** వేములవాడ : వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం కు మీడియా కన్వీనర్ గా కొనసాగుతూ, మున్నూరు కాపు కులానికి చేస్తున్న సేవలను గుర్తించి మున్నూరు కాపు కార్యవర్గం ఆధ్వర్యంలో చేకూర్తి నవీన్ కు శాలువాతో సన్మానించి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ప్రసాదం అందజేసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చేకూర్తి నవీన్ మాట్లాడుతూ మున్నూరు కాపు కుల సంఘానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాని రానున్న రోజుల్లో కుల అభివృద్ధికి కుల సంఘానికి సేవ చేస్తానని ఈ సందర్భంగా చేకూర్తి నవీన్ తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో వేములవాడ పట్టణ మున్నూరు కాపు కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు

## కుల సంఘం నిర్వహిస్తున్న చిట్టీ వ్యవహారంలో మహిళపై దాడి




ఇల్లంతకుంట జూలై 1(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో బుధవారం రోజు మహిళలు నిర్వహించిన కులసంగం చిట్టి ఇరువురు మహిళల మధ్య ఘర్షణకు దారితీసి ఒకరిపై ఒకరు దాడి చేసుకునేంత వరకు వెళ్ళింది ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మహిళలు నిర్వహించిన చిట్టి విషయంలో గొడవ ముదిరి దాచారం గ్రామానికి చెందిన కోనేటి లక్ష్మి పై బెజ్జంకి గ్రామానికి చెందిన బండి సరవ చెప్పుతో దాడి చేసికొట్టగా ఆమె జాకెట్ చిరిగి పోయినది కోనేటి లక్ష్మి పిర్యాదు చేయగా బండి సరవ పై కేసు నమోదు చేసి నట్లు ఎస్ ఐ అశోక తెలిపారు

### కస్తూర్బా పాఠశాలలలో మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



జగిత్యాల, జూలై 1,(ప్రజా జ్యోతి).బుధవారం జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపడుతున్న మరమ్మత్తు (సివిల్) పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. **ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ** కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థినులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇప్పటికే 7 కస్తూర్బా పాఠశాలల్లో మరమ్మత్తు పనులు పూర్తయ్యాయని, మిగిలిన 7 పాఠశాలల్లో జరుగుతున్న పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము, జిల్లా ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

**మహితాపూర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చీరల కానుక అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**రాయికల్ జూలై 01 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సోమవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ఐదుగురు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా లబ్ధిదారులకు చీరలను కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గన్నె రాజిరెడ్డి, కోల శ్రీనివాస్, రవీందర్ రావు, సురేందర్ నాయక్, బెజ్జంకి మోహన్, వార్డు సభ్యులు బొమ్మెన లక్ష్మీబాబు, నేమిళ్ల లత, లింగంపల్లి లక్ష్మణ్, కొల్ల నారాయణ, వన్నెల వికాస్, బాలయ్య, మండల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, యువత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మేఘా ఇండస్ట్రీస్‌పై ఆహార భద్రత అధికారుల దాడులు

### -1,600 కిలోల రఫ్ బ్రాన్, 750 కిలోల మీల్ మేకర్ స్వాధీనం



కరీంనగర్ టౌన్,జూలై 1(ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశ్‌రాజ్‌పల్లె గ్రామంలోని మేఘా ఇండస్ట్రీస్‌పై బుధవారం ఆహార భద్రత శాఖ అధికారులు పోలీసు టాస్క్ ఫోర్స్‌తో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించారు. మీల్ మేకర్ తయారీలో కేవలం పశువుల దాణా పరిశ్రమల్లో మాత్రమే వినియోగించాల్సిన రఫ్ బ్రాన్ (రైస్ బ్రాన్ ఉప ఉత్పత్తి)ను ఉపయోగిస్తున్నట్లు అందిన సమాచారంతో ఈ తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో మానవ వినియోగానికి అనుమతి లేని రఫ్ బ్రాన్‌ను మీల్ మేకర్ తయారీలో వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తయారీ యూనిట్ ప్రాంగణంలో సుమారు 1,600 కిలోల రఫ్ బ్రాన్ నిల్వలో ఉన్నట్లు గుర్తించిన అధికారులు, విచారణలో దానిని మీల్ మేకర్ తయారీలో ఉపయోగిస్తున్నట్లు నిర్ధారించారు. అదేవిధంగా, రఫ్ బ్రాన్‌తో తయారు చేసిన సుమారు 750 కిలోల మీల్ మేకర్‌ను కూడా అధికారులు గుర్తించారు. నిబంధనల ప్రకారం రఫ్ బ్రాన్‌తో పాటు మీల్ మేకర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారులు రఫ్ బ్రాన్, మీల్ మేకర్ నమూనాలను సేకరించి ప్రయోగశాల విశ్లేషణకు పంపించారు. పరీక్షా ఫలితాలు వచ్చిన అనంతరం సంబంధిత సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ

- డి.పి.ఆర్.ఓ. వంగరి శ్రీధర్.
- అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో దుష్ప్రచారం, ఫేక్ వార్తలు ప్రచారం చేస్తే చట్ట పరంగా కఠిన చర్యలు
- జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ప్రత్యేక సమావేశం



జగిత్యాల, జూలై-01,(ప్రజా జ్యోతి). జిల్లాలో అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ నిబంధనలు మేరకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయబడునని జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ కన్వీనర్ / జిల్లా పౌర సంబంధాల అధికారి వి. శ్రీధర్ తెలిపారు. బుధవారం జిల్లా పౌర సంబంధాల కార్యాలయంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించగా జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్ట్ లు రి అప్లై చేసేవారు మరియు నూతనంగా అప్లై చేసేవారు జూలై 5 తేది లోపు ఆన్లైన్ లో అప్లికేషన్ చేసుకోగలరని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిందనీ ఈ తేదీ లోగా చేసుకున్న దరఖాస్తులను తోరలో జరగబోవు 3వ కమిటీ సమావేశం నిర్వహించి నూతన 2026-28 సంవత్సరం నకు కార్డులు జారీ చేయబడునని కమిటీ తీర్మానించింది. 2022-24 సంవత్సరం నకు జారీ చేసిన అక్రిడేషన్ కార్డులు 22, జూలై, 2026 తేదీ వరకు పొడిగిస్తూ కమిషనర్ సమాచార పౌర సంబంధాల శాఖ హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఈ నూతనఅక్రిడిటేషన్ అప్లికేషన్ లు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అక్రిడేషన్ కార్డుల జారీ విషయంలో కొంతమంది తప్పుడు సమాచారం ,ఫేక్ వార్తలు సోషల్ మీడియాలో ప్రచారం చేయడం గమనించడం జరిగినదనీ. ఇకముందు ఈ విధంగా ఎవరైనా ఇలాంటి చర్యలకు (దుష్ప్రచారం/ఫేక్ వార్తలు) పాల్పడితే వారిపై కఠిన చర్యలు చట్టపరంగా తీసుకొనవడునని పేర్కొన్నారు.

# పశువుల రక్షణకు ముందడుగు

### – బీర్సానిలో లంపి టీకాల శిబిరం




బుగ్గారం జులై 01( ప్రజాజ్యోతి ):బుగ్గారం మండలంలోని బీర్సాని గ్రామంలో పశువులను లంపి స్కిన్ వ్యాధి (ఎల్ఎస్‌డీ) నుంచి రక్షించేందుకు నిర్వహించిన టీకాల కార్యక్రమం విజయవంతమైంది. పశువైద్యాధికారి డా. తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామంలోని అర్హత కలిగిన 125 పశువులకు లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పాడి రైతులకు లంపి స్కిన్ వ్యాధి లక్షణాలు, వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పశువుల సంరక్షణపై అవగాహన కల్పించారు. పశువుల్లో జ్వరం, చర్మంపై గడ్డలు, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీప పశువైద్య అధికారులను సంప్రదించాలని సూచించారు. టీకాల కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ ప్రశాంత్‌తో పాటు సిబ్బంది మనోజ్, గౌస్, కుమారస్వామి, సుల్తానా పాల్గొని వ్యాక్సినేషన్‌ను సమర్థవంతంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కారుకూరి శరణ్య--చంద్రశేఖర్ శిబిరాన్నిసందర్శించి కార్యక్రమానికి సహకారం అందించారు. గ్రామానికి చెందిన పలువురు పాడి రైతులు తమ పశువులకు టీకాలు వేయించుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, లంపి స్కిన్ వ్యాధి నివారణకు అర్హత కలిగిన ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకా వేయించాలని, పశువుల ఆరోగ్య పరిరక్షణలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం కావాలి

– జగిత్యాల డీఎస్పీ కే. పురుషోత్తం రెడ్డి




గొల్లపెల్లి జులై 01 (ప్రజాజ్యోతి) గొల్లపల్లి మోడల్ స్కూల్‌లో ఘనంగా మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సు విద్యార్థులకు 3ఆర్ ఫార్ములాను పరిచయం చేసిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్‌యువత విద్యార్థులు క్షణికానందం కోసం మాదకద్రవ్యాల (డ్రగ్స్) వైపు ఆకర్షితులై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జగిత్యాల డీఎస్పీ కే. పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మోడల్ స్కూల్‌లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సు బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది ఇందులో లీడ్ ఇండియా ఫౌండేషన్ షీ టీం మహిళా సాధికారత సఖీ సంస్థల అధికారులు సైతం డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు ముందుగా మోడల్ స్కూల్ విద్యార్థుల తో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల డీఎస్పీ కే. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో మత్తు పదార్థాలు యువతను ఏ విధంగా నిర్వీర్యం చేస్తున్నాయో ఆందోళన వ్యక్తం చేశారు కేవలం సరదా కోసం మొదలయ్యే చిన్న అలవాటు ఆ తర్వాత ప్రాణాలు తీసే డ్రగ్స్ వ్యసనంగా ఎలా మారుతుందో ఉదాహరణలతో వివరించారు డ్రగ్స్ రవాణా విక్రయాలు మరియు వినియోగంపై చట్టం చాలా కఠినంగా ఉంటుందని ఎన్డీపీఎస్ చట్టం కింద బుక్కయితే బెయిల్ రావడం కూడా కష్టతరమవుతుందని, దీనివల్ల జీవితాంతం జైలు పాలు కావాల్సి వస్తుందని హెచ్చరించారు ఒక్కసారి పోలీస్ కేసు నమోదైతే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు కావడమే కాకుండా పాస్‌పోర్ట్ వీసాలు రాక విదేశాలకు వెళ్లే అవకాశాలు కూడా శాశ్వతంగా కోల్పోతారని విద్యార్థులను అప్రమత్తం చేశారు మీ చుట్టుపక్కల గానీ విద్యాసంస్థల పరిసరాల్లో గానీ ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ మత్తు పదార్థాలు గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 1098 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని డీఎస్పీ కోరారు సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్న విషయాన్ని గుర్తుంచుకుని విద్యార్థులు చదువుపైనే ఏకాగ్రత పెట్టాలని చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు

అనంతరం లయన్స్ క్లబ్ నూతన ప్రెసిడెంట్ బొమ్మన కుమార్ మాట్లాడుతూ తాము లయన్స్ క్లబ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సమాజ మార్పు కోసం చేపట్టిన మొదటి కార్యక్రమాన్ని రేపటి భారత భాగ్యవిధాతలైన మోడల్ స్కూల్ విద్యార్థులతో ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు విద్యార్థులు జీవితంలో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా విద్యార్థుల రక్షణ కోసం ఆయన రిజెక్ట్ రిపోర్ట్ రెస్క్యూ 3 ఆర్ ఫార్ములా అనే ప్రత్యేక విధానాన్ని వివరించారు ఎవరైనా తప్పుడు అలవాట్లను ప్రోత్సహిస్తే మొహమాటం లేకుండా నో అని తిరస్కరించాలని రిజెక్ట్ ఎవరైనా డ్రగ్స్ బారిన పడితే ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని రిపోర్ట్ స్నేహితులను తప్పుడు మార్గంలోకి వెళ్లకుండా కాపాడుకోవాలని రెస్క్యూ హితవు పలికారు మత్తుకు బానిస కాకండి జీవితాన్ని గెలవండి అని ఆయన విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు ఈ సదస్సులో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల మానసిక శారీరక ఆరోగ్యం ఏ విధంగా దెబ్బతింటుందో శాస్త్రీయంగా వివరించారు లీడ్ ఇండియా కోఆర్డినేటర్ తాడూరు శ్రీనివాస్ ఆచార్య విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రసంగించారు కార్యక్రమంలో భాగంగా డి.ఎస్ పి విద్యార్థులందరితో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటాం అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు చివరగా స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సిగ్నేచర్ బోర్డ్‌పై అతిథులు విద్యార్థులు సంతకాలు చేసి తమ మద్దతును తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరజ ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి డి డబ్ల్యు ఓ భాస్కర్ ధర్మపురి సీఐ ఏ రామ్ నరసింహారెడ్డి గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి ప్రోగ్రామింగ్ చైర్మన్ చాడా సత్తయ్య డీసీజేహెచ్ లయన్ ముసుకు కరుణాకర్ రెడ్డి లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్ కోశాధికారి సట్ట సురేష్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి వైద్యాధికారి శ్రీకాంత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు



## అభివృద్ధే విమర్శలకు సమాధానం : ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

రాయికల్ జూలై 01 (ప్రజా జ్యోతి) అభివృద్ధి పనుల ద్వారానే విమర్శలకు సమాధానం చెబుతున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలానికి ఆరు పల్లె దవాఖానలు మంజూరయ్యాయని తెలిపారు. రాయికల్ పట్టణంలో రూ. 5 కోట్ల వ్యయంతో 16 లక్షల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకు, పైప్‌లైన్ నిర్మాణం చేపడుతున్నామని, దీంతో ప్రజలకు తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాలలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో రూ. 50 కోట్లతో 15 ఎకరాల్లో క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో క్రీడా మైదానం, కోచ్‌లు, అవసరమైన మౌలిక వసతులు కల్పించనున్నామని, ఇది జిల్లా క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, చల్గల్ కేంద్రంగా సహజ వ్యవసాయ ప్రణాళికలు ర . ఈ కారణంగానే కేంద్రీయ విద్యాలయానికి భూమి కేటాయింపులో కొంత జాప్యం జరిగిందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కోరారు.

## మద్యానికి బానిసై ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

రాయికల్, జూలై 01 (ప్రజా జ్యోతి)

రాయికల్ పట్టణానికి చెందిన రామకృష్ణ అలియాస్ కిట్టు (36) అనే వ్యక్తి మద్యానికి బానిసై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడి భార్య ఖమ్మం కావ్య ఫిర్యాదు మేరకు, రామకృష్ణ కొంతకాలంగా అనారోగ్యంతో పాటు మానసిక అస్వస్థతతో బాధపడుతూ మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో తరచూ ఇంట్లోని సామగ్రిని చిందరవందరగా పడేసి, మద్యం మత్తులో జీవితంపై విరక్తి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## కండ్లపల్లి పాఠశాలలో విద్యాసామగ్రి పంపిణీ



బీర్‌పూర్, జూలై 1 (ప్రజా జ్యోతి): బీర్‌పూర్ మండలం కండ్లపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వనపర్తి రమేష్ – దుర్గ దంపతుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సిరుప నాగభూషణం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసం వేణుగోపాల్, గ్రామ సర్పంచ్ తోగిడి సత్తవ్వ, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, దాతల సహకారంతో విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం అభినందనీయమని, ఇది వారి విద్యాభ్యాసానికి ఎంతో ప్రోత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుమ్మరిపెల్లిలో రూ.5 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ..

### ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న లిడాక్టర్ ఎం. సంజయ్ కుమార్ ఎమ్మెల్యే



రాయికల్, జూలై 01 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలం కుమ్మరిపెల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధుల కింద రూ. 5 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన గుమ్మడి సంధ్య--తిరుపతి దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీరను కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ శేఖర్, మాజీ ప్రాంతీయ రవాణా సంస్థ సభ్యులు సుధాకర్ రావు, కోల శ్రీనివాస్, రవీందర్ రావు, సురేందర్ నాయక్, బెజ్జంకి మోహన్, సతీష్ రావు, మాజీ సర్పంచ్ స్వప్న వెంకటేశ్వర రెడ్డి, భూమయ్య, మాజీ ఉప సర్పంచ్ రాజు, నాయకులు సుర జగన్, బాలరాజు, పోచలు, శంకర్, నల్ల పవన్, వార్డు సభ్యులు, మండల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

